కథ

# సీతమ్మ పుట్టిన రోజు

''నానమ్మా! ఇదో నీ ఉత్తరం'' అంటూ గాలిదుమారంలా వచ్చి కార్డు చేతిలో కుక్కి వాకిట్లోకి పరుగెత్తింది శాంతి.

ఆదివారం మధ్యాహ్నం భోజనాలు ముగించి ఇంటిల్లిపాది విశ్రాంతి తీసుకుంటున్నారు. రామాయణం చదువుతున్న సీతమ్మ విస్మయంగా, నమ్మలేని నిజాన్ని విన్నట్టు దిగ్భ్రాంతి చెందింది. చేతిలో ఉన్న కార్డుని చూస్తూ స్థాణువులా కూర్చుండిపోయింది. పడక్కుర్చీలో కునికిపాట్లు పడుతున్న శివరామయ్య శాంతి గావుకేకకి ఉలిక్కిపడి లేచి కూర్చున్నాడు. చీరకొంగు కుట్టుతున్న సునీత కార్డు శుభవార్తను మోసుకొచ్చిందా లేక చావుకబురు చేరవేస్తున్నదా అన్న అనుమానంతో భయంగా చూస్తూండిపోయింది.

''ఉత్తరం ఎవరి దగ్గరినుంచమ్మా?'' అంటూ ప్రశ్నించాడు రమణ. అతను సీతమ్మ పెద్దకొడుకు.


ఉలుకూపలుకూ లేకుండా కూర్చున్న సీతమ్మ తీరు, కలగాపులగంగా ముఖంలో దోబూచులాడుతున్న భావాలు చూసి రాఘవ టి.వి.కట్టేసి అమ్మ దగ్గరికి చేరాడు. వంశీ చేతిలో ఉన్న పుస్తకాన్ని సోఫాలోకి గిరాటేసి ఒక్క ఉదుటున ఆమె చేతిలో నలుగుతున్న కార్డుని లాక్కున్నాడు. వెనక్కు తిప్పి చిరునామా పరిశీలించాడు. ''ఎడ్రసు కరెక్టుగా ఉన్నది కనుక లెటర్ మనకే వచ్చింది'' అన్నాడు.

''ఏం రాసుందో చదువు ముందర'' అంటూ కంగారును అణుచుకుంటూ అర్థించింది రెండో కోడలు నాగవల్లి.

''చి.సౌ.ల సీతకు పుట్టినరోజు శుభాకాంక్షలు. చాలా సంవత్సరాల నుంచి అభినందించాలన్న కోరిక ఇప్పటికి కానీ రూపు దాల్చలేదు. కాలంతో పోటీ పడి అలసిపోవటం మొదటి కారణమైతే, సాఫీగా సాగుతున్న నీ జీవితానికి చిన్ననాటి స్నేహం ఆటంకం కాకూడదన్న జాగ్రత్త మరోటి. అరవయ్యో పడిలో కట్టుబాట్లేమిటన్న తెగింపుతో, స్నేహమాధుర్యాన్ని చవిచూడాలన్న కాంక్షతో ధైర్యం చేశాను. నన్ను మన్నించు. నీ కుటుంబ సభ్యులందరికీ నా ఆశీస్సులు. త్వరలో నిన్నొకమారు కలవాలని పాత రోజులు తిరగతోడుకోవాలని ఆశగా ఉన్నది. ప్రయత్నిస్తాను. ఇట్లు నీ నేస్తం సాయిరామ్'' అంటూ గడగడా చదివి వినిపించాడు వంశీ.

అందరూ! అమ్మయ్య అంటూ పెద్దగా నిట్టూర్చి స్థిమితపడ్డారు.

చిన్ననాటి స్నేహాన్ని గుర్తుంచుకున్న సాయిరామ్ ఆత్మీత



యతకు సీతమ్మ కళ్లు చెమర్చుతూంటే, మనస్సు ఆనందంతో తబ్బిబ్బయింది. ఈ నలభై సంవత్సరాల వైవాహిక జీవితంలో తన ఉనికిని గుర్తుంచుకుని ఉత్తరం ముక్క రాసిన ప్రాణి లేదు. ఎందుకంటే కూతురి పెళ్లి జరిపించాల్సిన బాధ్యత తీరంగానే ప్రపంచంతో తమకింకేమీ పని లేదన్నట్టు తల్లిదండ్రులిద్దరూ పోయారు. క్షేమ సమాచారాలు తెలిపే తోబుట్టువులు కానీ స్నేహితులు గానీ లేరు. తన కుటుంబం చుట్టూ ఆత్మీయత అనే పరిధి గీసుకున్నది. ఆకస్మికంగా వచ్చి పడిన శుభాకాంక్షలు పిల్లతెమ్మెరలా మేనును తాకి స్వాంతన చేకూర్చాయి.

ఆమెకిప్పుడు 60 వసంతాలు నిండాయి.

శ్రీదేవీ ప్రభాకర్ జంధ్యాల

జీవితానుభవాలతో తల పండింది. వార్ధక్యపు ఛాయలు శరీరాన్ని ముసురుకుంటున్నాయి. చెరగని చిరున వ్వుతో అందర్నీ వాత్సల్యంగా పలకరిస్తుంది. ప్రశాం తంగా ఉన్న ఆమెను చూస్తే మనకి తెలియకుండానే గౌరవభావం కలుగుతుంది.

''అత్తయ్యగారి పుట్టినరోజు ఇవాళేనన్నమాట. గ్రాండ్‌గా జరుపుకుందాము'' అంటూ సునీత చీరను పట్టుకుని గదిలోకి వెళ్లింది.

ఆనందం, ఆశ్చర్యం ముప్పిరిగొన్న సీతమ్మకు తన చుట్టూ ఉన్న వారి మాటలేం వినపడలేదు. లేక పోతే కోడలి చెయ్యి పట్టి ఆపేసి ''ఇప్పటి దాకా లేని ఆర్భాటం మరి మందు కూడా అవసరం లేదు'' గట్టిగా చెప్పేది. నాకు ఫలానిది కావాలన్న తాపత్రయం కానీ, అందుబాటులో లేదన్న వేదన గానీ లేకుండా నిర్లిప్తంగా ఉండటం నేర్చుకుని ఏళ్లు గడిచాయి. మధ్య తరగతి గృహిణి తప్పనిసరిగా నేర్చుకునే అలవాటది. వివాహంతో అన్నీ సమకూరాయన్న సంతృప్తన్నా కావచ్చు, లేదా కాలగమనంలో తన పనికి రంగరించుకు పోయిందన్న అసంతృప్తన్నా కావచ్చు. ఏదీ తేల్చి చెప్పటం చాలా కష్టం. అలాగే సీతమ్మ నిండుకుండ. మనసులో మాట బయటకు రావటం అరుదు.

ఆనందంలో దుఃఖాన్ని, దుఃఖంలో ఆనందాన్ని వెతుక్కోవడం మానవ నైజం. అందుకే కరిగిపోయిన మధురస్మృతులు ఆమె హృదయ ఫలకం మీద ఒక్కొటొక్క టిగా కదలాడటం మొదలెట్టాయి.

రాఘవరామయ్యగారికి లేకలేక కలిగిన ఏకైక సంతానం సీత. పట్టు లంగా, పొట్టిజా కెట్టు, బిగించి వేసిన జడ, ఘల్లు పట్టాలతో లేగదూడలా గంతులేసుకుంటూ తిరిగేది. ఊరంతా ఆమెదే, అక్కడి వారంతా బంధు జనమే. పలకాబలపం చేత పట్టుకున్నప్పటి నుంచీ ''నాన్నా! నా హాపీ బర్త్‌డే ఎప్పుడు?'' అంటూ ఆరా తీసేది. బర్త్‌డే ఆమెకొక పెద్ద పండుగ. క్రొత్తబట్టలు తొడుక్కుని, ప్రొద్దట నుంచీ చీకటిపడే దాకా మిత్రబృం దంతో చెరువులూ, గట్లు సర్వే చేస్తూ తిరిగే సేది. ఆ దినం ఆమెకు ఆట విడుపు. స్కూలు ఎగ్గొట్టి కనపడిన వాళ్లందరకూ మిఠాయిలు, ఫిప్పరమెంట్లు పంచుతూ దండిగా బహుమతులు రాబట్టుకునేది. సంగీతం మాస్టారిని సందు మొగదల నుంచి వెనక్కు తిప్పి పంపినా అమ్మ ఆ రోజు కోప్ప డేది కాదు. ఆ రోజంతా ఆమె ఆడింది ఆట పాడింది పాట.

మర్నాడు ప్రొద్దున్న నిద్ర లేస్తూనే ''నాన్నా! నా హాపీ బర్త్‌డే ఎప్పుడొస్తుంది?'' అంటూ ప్రశ్నించేది.

''బర్త్‌డేలు రోజూ రావు. స్కూలుకి తయా రవ్వు'' అంటూ అమ్మ మందలించేది. రఘురామ య్యగారు మాత్రం ముసిముసిగా నవ్వుతూ సమా ధానం చెప్పేవారు. ''ఎంతరా కన్నా, 364 రోజుల తర్వాత నీ బర్త్‌డే పరిగెత్తుకుంటూ వచ్చేస్తుంది.''

అది రేపే అన్నట్టు చెప్పేవారు.

రోజులు లెక్కించటం రాని సీత సంతోషంగా తలూపేది. తాత, మామయ్యల వరుసల వారు చేతిలో పెట్టిన రూపాయి, అర్థ మట్టిహుండీలోకి జారేవి. అది ఆమె ఖజానా. పాకం జీడీలు, తాటి ముంజులు, కొబ్బరికాయలు కొనుక్కుని తిన్నన్ని తిని మిగిలినవి దోస్తులకు పంచిపెట్టేది. ఇంతకు ముందు కటీఫ్ కొట్టిన వారందరూ జిగిరీ దోస్తుల య్యేవారు. వినాయకచవితి, టపాసుల దీపావళి, బొమ్మల సంక్రాంతి ఆమె పుట్టిన రోజు తెచ్చి నంత సంతోషం తెచ్చేవి కావు. ఈ పండుగ లన్నీ ఊరంతటికీ పండుగలు. కానీ తన పుట్టిన రోజో? ఆమె ఒక్క దానికే పండగ పెద్దపండగ. అందరి మీదా పెత్తనం చెలా యిస్తూ మకుటం లేని మహారాణిలా ఆర్భాటం చేసే రోజది. పెద్దగా కలిగిన కుటుంబం కాకపోయినా లేకలేక పుట్టింది కనుక పుట్టిన రోజు వేడుకలు ప్రతీ సంవత్సరం ఘనంగానే జరిగేవి. ఆమె పుట్టిన రోజు ఆమె మనస్సులో చాలా చాలా ప్రాముఖ్యం సంతరించుకున్నది.

కల్మషరహిత వాతావరణంలో, మమతానురాగాల మధ్య పసితనం గడిచిపోయింది. బ్రతుకంతా పూల బాటనే మధురోహలతో పెరిగి పెద్దదయింది. చదువు, సంస్కారం వంటపట్టాయి. వయసుతో పాటు అవగాహన పెరిగింది. తప్పొప్పులు, సుఖదుః ఖాలు అనుభవంలోకి రావటం మొదలెట్టాయి. తల కుమించిన కోర్కెలు చేతికి చిక్కని చందమామలా పూరిస్తాయని, గుర్రం లాంటి కోర్కెలకు పగ్గాలు లాగి పట్టడం నేర్చుకున్నది. మధ్యతరగతి మనుషులకు ఆశలు ఆకాశంలోని చుక్కలే మరి! అయినా తండ్రి చాటు పిల్లగా వెలితి తెలి యలేదు.

15వ సంవత్సరం జరుగుతూంటే పద వక్లాసు ఫస్టున పాసైంది. ఆ తరుణంలోనే సాయిరాం పరిచయం. తెలియని విషయా లెన్నో అతని దగ్గర తెలుసుకున్నది. అమ్మా నాన్నా దాచిపెట్టిన సంగతులెన్నో సాయిరాం విడమర్చి చెప్పేవాడు. అడగకముందే అవస రాలు తీరుస్తున్నంత మాత్రాన తండ్రి పెద్ద ధనవంతుడేమీ కాడన్న నిజాన్ని తెలియజె ప్పాడు. అణకువ, మెలకువ ఆడపిల్లకు అందాన్ని, మానసిక సౌందర్యాన్ని ఇనుమ డింప జేస్తాయన్న పరమ సత్యాన్ని తలలోకి జొప్పించాడు. అతని సాంగత్యం మధుర ఘట్టం అరమరికలు కుత్సితాలు తెలియని నిస్వార్థ రహితమైన చెలిమి.

## ఇంగ్లీషు రాణి!

**నిర్మాత, దర్శకుడు ఆదిత్యా చోప్రాతో వచ్చే ఫిబ్రవరిలో పెళ్లని వార్తల్లోకి వచ్చిన రాణీ ముఖర్జీ ఆ విష యమై నోరు మెదపలేదు. అలాగే ఇటీవల ఓ లాండ్‌ని కొన్న ఆమె బోల్డంత డబ్బు పోగొట్టుకుని మోసపోయిందని కూడా వార్తలొచ్చాయి. ఇలా వార్తల్లోకి వస్తున్న రాణీ ముఖర్జీ లేటెస్టుగా మరో వార్తతో పాపులర్ అవుతోంది. అదేంటంటే- హాలీవుడ్ సినిమాలో ఛాన్స్! త్వర లోనే ఆమె ఓ ఇంగ్లీషు సినిమాలో నటించబో తోందని బాలీవుడ్‌లో చెప్పుకుంటు న్నారు.**



ప్రతీ యేటా పుట్టిన రోజు వస్తున్నది, వెడుతున్నది. అయినవారి దీవెనలు, ఆప్తుల శుభాకాంక్షలు అందుతూనే ఉన్నాయి. చిరుకానుకలు వస్తూనే ఉన్నాయి. ఆ రోజున్న ఉత్సాహం, ఆనందం మరుసటి రోజుకి తగ్గినా పుట్టినరోజు కోసం ఎదురుచూడటం మటుకు మానలేదు. ఒక్కొక్క సంవత్సరం గడుస్తూంటే క్రొత్త క్రొత్త అనుభవాలు, బరువుబాధ్యతలు నెత్తిన పడ్తూ వచ్చాయి.

సాయిరాం భావుకుడు. మంచి చిత్రకారుడు. ఒక పుట్టినరోజున తను గీసిన పెన్సిల్ స్కెచ్ సీతకు బహూకరించాడట. ఎడారిలాంటి మైదానంలో ఒంటెద్దుబండి మీద బక్కచిక్కిన రైతు చర్నాకోల ఝులిపిస్తోన్న చిత్రమది. దాని పేరు 'జీవిత పయనం.' నిజంగా మనిషి ఏకాకిగా పుడతాడు. మరణిస్తున్నప్పుడు కూడా ఏకాకిగానే ఉంటాడు. ఈమధ్య ప్రయాణంలో బంధాలు, అనుబంధాలు పెంచుకుని సాలెగూడులో చిక్కుకున్న పురుగులా గిలగిలలాడతాడు. కానీ అప్పుడు కూడా ఒంటరివాడే. అదే జీవిత పయనం.

ఆ స్కెచ్ విలువకానీ, భావం కానీ అర్థమయ్యేటంతగా సీత ఎదగలేదప్పుడు. చక్కటి అద్దాలగాజులో, పూసల నెక్లెసో కాక ఇదేమిటని మూతి ముడుచుకున్నది. అతన్ని రెండు రోజులు విసుగూ విరామం లేకుండా సాధించింది. అతను శాంతస్వభావుడు కనుక చిరునవ్వుతో సరిపుచ్చాడు. కానీ జీవిత పయనానికి అర్థం తెలిసి వచ్చిన తర్వాత ఆ స్కెచ్‌ను చీరమడతల్లో పెట్టి బీరువా అడుగున భద్రపరుచుకున్నది.

అమ్మాయికి వయసొచ్చింది. పెళ్లిచేయాలని తండ్రి తొందరపడుతూంటే సిగ్గులమొగ్గయింది. శివరామయ్యతో వివాహం ఆమె జీవితాన్ని, ఉనికిని పూర్తిగా మార్చేసింది. పెద్దకుటుంబం, ఇద్దరు మరుదులు, ముగ్గురు ఆడపడుచులు. మామగారి నలుగురు అప్పచెల్లెళ్లు వచ్చిపోతూ ఉంటారు. బంధుత్వంలోని కలిసికట్టుతనం వంటరితనాన్ని పోగొట్టినా వచ్చేపోయే జనాల మాటలతో ఇల్లొక చిన్న సైజు సత్రంలా ప్రైవసీ అనేది లేకుండా చేసింది.

చన్నీళ్లకు వేన్నీళ్లు తోడని సీత హైస్కూల్లో టీచరుగా చేరింది. తనంతట తానుగా బరువుబాధ్యతలను తలపైకెత్తుకున్నది. ఇంటిపని, వంటపని స్కూలుపని అవలీలగా అయిందనిపించేది. శరీరంలో సత్తువ, తృప్తినిండిన మనస్సు. జీవన యానం సాఫీగా సాగిపోతున్న సమయంలో మనస్సుకి మొదటిసారి చిన్నకుదుపు తగిలింది.

పెళ్లయిన కొత్తలో వచ్చిన మొదటి పుట్టినరోజు తెల్లవారే లేచి తలకు స్నానం చేసి కొత్తచీర కట్టుకుంది. భర్తను నిద్రలేపుతూనే కాఫీకప్పు చేతికిచ్చి ''ఈ రోజు నా బర్త్‌డే'' అన్నది.

ఆనందంగా ప్రశాంతంగా ఉన్న భార్యముఖాన్ని చూస్తూ ''మెనీ, మెనీ హాపీ రిటర్న్స్ ఆఫ్ ది డే'' అంటూ చిన్న ముద్దు బహుమతిగా ఇచ్చాడు శివరామయ్య.

సీత పొంగిపోయి సిగ్గుమొగ్గైంది. తండ్రి ఆప్యాయత, తల్లిమార్దవత్వం మనసులో మెదిలాయి.

''సాయంత్రం తయారుగా ఉండు. షికారు కెళ్దాం'' అన్నాడు శివరామ్ ఆప్యాయంగా ఆమె జుట్టు నిమురుతూ.

ఆ సంతోషంతో పరుగులాటి నడకతో వంటింట్లోకి దూరింది. అత్తగారికి వంగి నమస్కరిస్తూ ''నా పుట్టిన రోజివాళ'' అన్నది దీవెనల కోసం ఎదురు చూస్తూ.

''నా మడిమంట కలిపావుకదే'' అంటూ వెనక్కి తగ్గిందావిడ. పనితో సతమతమవుతూ ఆవిడెప్పుడూ రుసరుసలాడుతూనే ఉంటుంది.

ఇంటికొచ్చిన చుట్టపక్కాలకు రెక్కలు విరుచుకుని వండిపెట్టటమే ఆమె ధ్యేయం, పరమార్థం. పార్వతమ్మ, అన్నపూర్ణను మరిపిస్తుందన్న మెప్పు చాలు.

బుడగలో గాలి లాగేసినట్టు సీత ఉత్సాహమంతా నీరుకారింది.

వరండాలో కూర్చుని పేపరు చదువుతున్న మామగారు మాత్రం దీవిస్తున్నట్టు చల్లగా చూశారు. ''అమ్మాయి పుట్టినరోజుకి సేమ్యా పాయసం, ఆ వడలు చెయ్యి. స్కూలు తర్వాత స్నేహితుల్ని తీసుకొచ్చి హాపీగా గడుపుతుంది'' అన్నారు.


దేవుడికి అలంకరించిన పూలమాల తీసి కోడలి తలలో దోపుతూ ''కాస్త పిండి రుబ్బేసి స్కూలుకెళ్లు. ఈ లోగా నేను మళ్లీ స్నానం చేసి మడి కట్టుకుంటాను'' అన్నది పార్వతమ్మ.

సాధింపుతో కూడిన అత్తగారి ఆప్యాయత సీత మనస్సుకి చల్లగా తాకింది. 3 కిలోల మినపప్పు అవలీలగా రుబ్బి పెట్టింది.

స్కూలు ముగిసిన తర్వాత నలుగురు లేడీ టీచర్లను వెంటపెట్టుకొచ్చింది. పార్వతమ్మ వరండాలో

## ఎప్పుడో మరి!

పవన్ కల్యాణ్-త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో నిర్మాణమవుతున్న 'జల్సా' వచ్చే సంక్రాంతికి రిలీజ్ అవుతుందనుకున్నారు. కానీ చూస్తుంటే ఆ చాన్సేమీ లేదనే అనిపిస్తోంది. మొదట్లో ప్రకాష్ రాజ్ డేట్ల వల్ల కొంత జాప్యం జరగడం అటుంచితే, హీరోయిన్ ఇలియానా డేట్లు పూర్తయిపోయినప్పటికీ ఆమెతో ఇంకా షూటింగ్ చేయటం మిగిలిపోవడంతో నిర్మాణం మరింత ఆలస్యం అయ్యే అవకాశాలున్నాయిట. హిందీ చిత్రం కోసం దక్షిణాఫ్రికా వెళ్లిన ఇలియానా తిరిగి 'జల్సా' కోసం డిసెంబరులో గనక డేట్లు ఇస్తే ఎప్పటికి పూర్తవుతుందో మరి. ప్చ్!



చెంగుపరుచుకుని సేదతీరుతున్నది. కాలేజీ నుంచి వచ్చిన మరుదులు , ఆడబడుచులు వారివారి పనుల్లో నిమగ్నమై ఉన్నారు. గిన్నెల్లో మచ్చుకైనా ఆ వడగానీ, చెమ్చాడు పాయసం గానీ లేదు. టీ, బిస్కెట్లు ఇచ్చి పరువు కాపాడుకున్నది.

''బాగున్నాయని పిల్లలందరూ మారువడ్డించుకున్నారు. అప్పుడే మీ మామగారి మేనత్త మునిమనవల్తోని దిగబడింది. రాకరాక వచ్చారని తలో రెండూ పెట్టాను. మూకుడు తోముతూ పనిమనిషి పిండి వంట చేసినట్టున్నావని ప్రశ్నిస్తే మిగిలిన నాలుగు వడలు, చిన్న గిన్నెడు పాయసం దానికిచ్చాను. కావాలంటే రేపు మళ్లీ చేస్తాను'' అన్నది పార్వతమ్మ చిన్నబుచ్చుకున్న సీతను చూస్తూ.

కంటినీరు బయటకి ఉరకకముందే సీత ప్రక్కకు తప్పుకున్నది. పుట్టిన రోజు పేరు పెట్టి చేసిన వంటకాలు రుచికోసమైనా తను తినలేదు. ఇంటి యజమాని మామగార్కి, ప్రొద్దస్తమానం కష్టపడే భర్త సంగతి గానీ పట్టించుకోని అత్తగార్ని తల్చుకుంటే నవ్వాలో ఏడవాలో తెలియలేదు.

త్వరగా స్నానం, పూజ ముగించుకుని భర్త కోసం ఎదురుచూస్తూ కూర్చుంది. షికారుకు వెళ్దామన్న శివ జ్వరాన్ని వెంటపెట్టుకు వచ్చాడు. డాక్టరుకి చూపించి, మందులు తీసుకుని వాడుతూంటే ముచ్చటగా మూడు రోజులు గడిచిపోయాయి. జ్వరం తగ్గిన తరువాత శివ ''సారీ, సీతా! నీకు చాలా శ్రమిచ్చాను'' అన్నాడు.

''ఫర్వాలేదు. మీరు కోలుకున్నారు. అదే పదివేలు'' అంటూ భర్తను చుట్టుకుపోయింది. ప్రేమగా అతను ఆమె జుట్టు నిమిరాడు.

పుట్టిన రోజున చేసిన ప్రామిస్ కాలగర్భంలో కలిసిపోయింది. కానీ అది తెచ్చిన చేదు అనుభవం ఆమెను చాలా రోజులు వెంటాడింది. ఇహ భవిష్యత్తులో పుట్టిన రోజు ఎవ్వరికీ చెప్పకూడదని నిర్ణయించుకుంది.

మరుసటి ఏడాది సీత వేవిళ్లతో నీరసపడి ముక్కుతూ మూలుగుతూ గడిపింది. లేచి తలంటుకుందామన్నా సత్తువ లేకపోయింది. భర్త మాత్రం మర్చిపోకుండా శుభాకాంక్షలు చెప్పాడు. నీరసంగా, నిరాసక్తంగా థాంక్స్ చెప్పింది.

''సాయంత్రం సినిమాకు వెడదాం'' అన్నాడు ఆఫీసుకి బయల్దేరుతూ.

''అవునూ, కాదూ'' అనకుండా భర్త వంక చూసి చిరునవ్వు నవ్వింది. ఆ నవ్వుకి వెయ్యి అర్థాలు. ''ప్రేమించే మనసున్న భర్త కోరికలు తీర్చకపోయినా ఫర్వాలేదు. కుటుంబం కోసం గొడ్డులా కష్టపడుతున్న భర్తను బయట తిప్పమని బలవంతపెట్టటం అతన్ని హింసించటమే. రోజుకి సుమారు 13, 14 గంటలు పనిచేసే వ్యక్తికి ఎంత విశ్రాంతి నిస్తే అంత మంచిది'' అనుకున్నది. సీత

చిటికెడు ప్రసాదమైనా తనకు పెట్టకుండా నోట్లో వేసుకొని అమ్మ నాన్నా గుర్తుకొచ్చారు. ''వాళ్లు తన వాళ్లు. తన కోసం బ్రతికిన వారు. తన సంతోషం, తన ఆనందం వారికి ముఖ్యం. కానీ ఇక్కడ తను పరాయి పిల్ల. కోడలు, కూతురు కాదు అనుకుంటే మనస్సుకు ములుకులా గుచ్చుకున్నది. కానీ మరుక్షణమే వివేకం మేలుకున్నది''

''ఛీ! నేనెందుకిలా నన్ను నేను వేరుచేసుకుంటున్నాను. ఇది నా కుటుంబం. వీరందరూ నా వారు. నా భర్త ద్వారా వచ్చిన ఆత్మీయులు. వారందరూ సంతృప్తిగా ఉండటం, తినటం నా లక్ష్యం. అంతేగానీ బాధపడకూడదు. అది అసూయ అనిపించుకుంటుంది'' అనుకున్నది.

ఊహించిన విధంగానే అతనికి పార్ట్‌టైమ్ జాబ్ నుంచి సెలవు దొరక్క రాత్రి 10 గంటలు ప్రాంతంలో ఇల్లు చేరుకున్నాడు.

మిగతా వారికెవరికీ ఆమె పుట్టిన రోజు ఆలోచనే రాలేదు. ప్లీడరుగా వస్తున్న మామగారి ఆదాయం తొమ్మిది మంది కుటుంబ సభ్యుల అవసరాలకు బొటాబొటీగా సరిపోతున్నది. రోజువారీ నడక కుంటుపడకుండా, పరువు బజారుకెక్కకుండా ఉంటే చాలనుకునే మధ్య తరగతి కుటుంబీకులకు పండగలు, పుట్టిన రోజులు అదనపు ఖర్చులు.

అలా సీత పుట్టినరోజు ఆమె జీవితంలో మరుగునపడిపోయింది. 24 వసంతాలు నిండేనాటికి కలలు కనే మనస్సు మూగపోయింది. వాస్తవాలు పెనుభూతాల్లా వెంటపడ్డాయి. ఇద్దరు పిల్లల తల్లిగా, ఇల్లాలుగా ఎదిగింది. ఆలోచనలకు పరిపక్వత వచ్చింది. ఉన్నంతలో తృప్తి, జరిగినంతలో ఆనందం ఉన్నాయన్న సగటు మనిషి ప్రాథమిక సూత్రాన్ని తనకి అన్వయించుకున్నది.

ముగ్గురు ఆడబడుచుల వివాహాలకి ఆస్తిలో సగభాగం హారతికర్పూరంలా కరిగింది. మామగారి అనారోగ్యం, మరుదుల పై చదువులు మిగతా సగం మింగేశాయి. బ్యాంకు బాలన్స్ నిల్‌గా చేతికి వచ్చినా అప్పుల బెడద మాత్రం లేదు. అత్తగారి ఆకస్మిక మరణం ఆమెను ఇంటికి పెద్దదిక్కుగా మార్చింది. టైము ప్రకారం అందరికీ అన్నీ సమకూర్చి పెడుతూ ఉన్నంతలో లోటు రాకుండా ఇల్లు నడపటం మీద ధ్యాస నిలిపింది. విందులు, వినోదాలు కడుపునిండిన వాళ్లకి గానీ డొక్క మాడే వారి దరి చేరకూడదు'' అనుకున్నది. మరుదులు చేతికంది వచ్చే సమయానికి పిల్లలు చదువులకెదిగి వచ్చారు. యాంత్రికమైన జీవితం. అరుపు, అలసట లేనిదే ''అమ్మ'' అని పిల్లల అభిప్రాయం. అమ్మ స్థానం చాలా ఉన్నతమైనదని అక్కడ

## ఐశ్వర్యతో సల్మాన్!!

సల్మాన్‌ఖాన్-ఐశ్వర్యారాయ్‌ల 'వ్యవహారం' అందరికీ తెలుసు కదా! వాళ్లు ముఖాముఖీ ఎదురుపడ్డానికి కూడా ఇష్టపడరని వేరే చెప్పక్కర్లేదు. అయితే తాజా వార్తల ప్రకారం- ఐశ్వర్య ప్రక్కన సల్మాన్ నిలబడబోతున్నాడట. లండన్‌లోని ప్రముఖ వాక్స్ మ్యూజియంలో నిలబెట్టబోయే కొత్త బొమ్మ సల్మాన్ ఖాన్‌దేనట. వచ్చే జనవరిలో ఆవిష్కరించబోయే సల్మాన్ వాక్స్ బొమ్మను ఐశ్వర్య వాక్స్ బొమ్మ పక్కనే వుంచబోతున్నారట మ్యూజియం నిర్వాహకులు. కమర్షియల్‌గా జనాల్ని ఆకట్టుకోవాలనే ఇలా ఇద్దరినీ పక్కపక్క వుంచుతున్నామంటున్నారు వాళ్లు. నిజంగా కాకపోయినా బొమ్మలుగానైనా ఆ ఇద్దరూ పక్కపక్కనే వుంటారన్న మాట.



అన్నీ త్యాగాలే కానీ కోరికలుండరాదని అనుభవాలు నేర్పాయి. బిడ్డల భవిష్యత్ తీర్చిదిద్దటం తల్లి ప్రధాన కర్తవ్యమని మనసారా నమ్మింది.


''సీతమ్మ సంసారం చూడముచ్చటగా ఉన్నది. గీటు దాటని కొడుకులు, అనుకూలవంతులైన కోడళ్లు, ముత్యాల్లాంటి మనమలు'' అంటారు అందరూ.

ఆ మాట తన చెవుల్లో అమృతం పోసినట్టు అనిపిస్తోంది. కానీ అసలు విషయం వేరు. అందరినీ ఒక త్రాటిమీద నడిపించటానికి యజమాని, యజమానురాలు ఎన్ని అవరోధాలను దాటాలో, ఎన్ని గడ్డు సమస్యలు ఎదుర్కోవాలో ఎన్ని ముఖాల్ని ఫణంగా పెట్టాలో ఆమెకు స్వానుభవమే.

అందరూ తనని గౌరవిస్తారు. ప్రతీ చిన్న పనికి తన సలహా తీసుకుంటారు. కానీ నువ్వు కష్టపడకమ్మా అన్న స్వాంతన కానీ, నీకేం కావాలమ్మా అన్న చల్లని మాటను గానీ ఇంతవరకూ వినలేదు. వారి మనసులో తన పట్ల ఉన్న భావాన్ని పెదవి మీదకు తీసుకురాలేదు. అదే ఆమె వేదన. ప్రేమ కోసం, ఆప్యాయత కోసం తపించిపోతున్నది.

అందరి సంగతీ ఎందుకు? భర్త ఆదరణ కోసం జీవితమంతా ఎదురుచూస్తూ గడిపింది. పిల్లల చిన్నతనంలో చూపించిన ఆప్యాయత, అనురాగం, శ్రద్ధ క్రమంగా తగ్గుముఖం పట్టాయి. భర్తకు అనుకూలంగా నడుచుకోవటం భార్య బాధ్యత అన్న భావం మాత్రం కొట్టొచ్చినట్టు కనపడేది. మనసు విప్పి మాట్లాడితే భార్య అభిప్రాయాన్ని తెలుసుకుందామన్న ఆలోచన లేని మర మనిషి శివ యాంత్రికంగా, నిస్సారంగా రోజులు గడపటం అలవాటు చేసుకున్నాడతడు. జీవితంలోకి ప్రేమ, ఆప్యాయత చొప్పించాలని ఆమె చేసిన ప్రయత్నాలన్నీ వృధా అయ్యాయి. అతని నడివడిక వెనుక ''నే చెప్పింది వినకెక్కడ పోతుందన్న అహం భావం'' అప్పుడప్పుడు పొడచూపేది. అందుకే వాళ్లిద్దరి మధ్య అంత దగ్గరితనం లేదు.

అత్తగారు పోయిన తర్వాత ఉద్యోగం మానేసింది. అది అతని సలహా మీదనే. ''ఇంటి పని, స్కూలు పని చేసి అలిసిపోతున్నావు. ఆరోగ్యం పాడవుతుంది'' అన్నాడు. కానీ నాటి నుంచి నేటి వరకూ చేతిలో పది రూపాయలు పెట్టి ''నీ గురించి వాడుకో'' అనలేదు. తనకొక వ్యక్తిగా గుర్తించటం లేదు అన్న భావం ఆమెను చాలా రోజులు బాధించింది. క్రమేపి మర్చిపోయింది. తలనొప్పితో పడుకుంటే ఆర్ద్రంగా తల నిమిరి 'అలిసిపోయావా' అని ఏనాడూ ప్రశ్నించలేదు. స్వాంతన కూర్చలేదు. ఈ కూర బాగా చేశావు అన్న మెప్పుదలగానీ, నువ్వీ చీరలో అందంగా ఉన్నావన్న సంఘటన గానీ లేదు. ''ఆకలేస్తున్నది అన్నం పెడతావా'' అని జాలిగా అడుగుతాడుగానీ, ''నువు తిన్నావా లేకపోతే తిను'' అన్న సందర్భాలు కానీ లేవు. 'చిన్నతనంలోనే అతని మనస్సుకి వార్ధక్యం వచ్చింది' అనుకున్నది. ''స్పందన లేని జీవి'' అని సరిపెట్టుకున్నది. కానీ ఆమె అసంతృప్తి ఎప్పుడూ ఎవరి దగ్గరా బయటపెట్టలేదు.




స్తబ్దుగా ఉండే అన్నగారి దగ్గర కన్నా సజీవంగా ఉండే వదిన దగ్గరే అందరికీ చనువు. కుటుంబానికంతకూ సరంగులాంటిదామె. ఆమె సహనం, ఓర్పు, హుందాతనం మరుదులను, ఆడబడుచులను మరింత దగ్గరకు చేర్చాయి. వారి ప్రేమ, గౌరవాలు ఆమెకు ఊపిరిపోశాయి.

పెద్ద కోడలు రాకతో ఇంటి వాతావరణం మారిపోయింది. ''చచ్చిపోయిన వాళ్ల తిథులు, నక్షత్రాలు గుర్తుపెట్టుకుని తద్దినాలు పెట్టటం ఎంత ముఖ్యమో బ్రతికి ఉన్న వారి బర్త్‌డేలకి అంతకన్నా ఎక్కువ ప్రాముఖ్యమివ్వాలని'' పంతం పట్టింది. ''జీవించి ఉన్నప్పుడు చూపలేని ఆప్యాయత, ఆదరణ చచ్చిన తర్వాత వ్యక్తం చేసినా చెయ్యకున్నా ఎండిన చెట్టుకు నీరు పోయటం లాంటిది. రొటీన్ జీవితాల్లో చిన్న చిన్న సంఘటనలతో కూడా ఆనందాన్ని వెతుక్కుంటూ, కలిసి గడిపితేనే ఉమ్మడి కుటుంబం పటిష్టపడుతుంది'' అని అంటుంది.

బర్త్‌డేలు, రిజల్టు వచ్చిన రోజు, అలాగే ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు వచ్చినప్పుడు పండగ రోజు కన్నా హడావుడి పడి సంతోషించాల్సిన సమయాలు కనుక పార్టీ తప్పనిసరి అని అందరి చేత ఔననిపించింది. అందరి సహాయ సహకారాలతో పిక్నిక్ లేకపోతే సినిమా చూడటం లాంటివి ఏర్పాటు చేస్తుంది. ఆ రోజు వంటగదికి సెలవు ప్రకటించి ఉదయం కాఫీ నుంచి రాత్రి తాగే పాల వరకూ బయట నుంచే తెప్పిస్తుంది. ఆ రోజు అందరికీ ఆటవిడుపు మరి!

అందరి పుట్టిన రోజులు డైరీలో రాసుకుంటూ సీతమ్మ పుట్టిన రోజు అడిగితే నాకు గుర్తు లేదని దాటేసింది. శివరామయ్య కూడా మర్చిపోయాడు. పిల్లలిద్దరికీ తెలిసే ఛాన్సే లేదు. ఎస్.ఎస్.ఎల్.సి. సర్టిఫికెట్లు చూస్తానంటే అటకమీద పెట్టినప్పుడు ఎలుకలు కొట్టేశాయని అబద్ధం చెప్పింది. ఎందుకంటే కట్టుకున్న భర్త తన కష్టం సుఖం తెలుసుకోవాల్సిన వానికి లేని 'అక్కర' మరెవరికీ అక్కరలేదనుకున్నది. అతని అలక్ష్యం ఆమెను గాయపరిచింది.

పుట్టినరోజని, పెళ్లిరోజని, ప్రమోషను రోజని కొడుకులు, కోడళ్లు మనుమలు ఆఖరికి శివరామయ్యగారు కూడా జరుపుకుంటూంటే మనసారా ఆనందించి అందరి సుఖంలో పాల్పంచుకునేది. ''నా వారి ఆనందం, నాకు శ్రీరామరక్ష'' అనుకున్నది. అంతేకానీ మనసులోని వేదనను బయట పెట్టలేదు. ఎప్పుడూ కినుక వహించలేదు.

ఈ రోజు సాయిరాం శుభాకాంక్షలు ఎనలేని తృప్తినిచ్చాయి. ఇంత పెద్ద ప్రపంచంలో కనీసం ఒక్కరైనా తనని గుర్తించి తన జన్మదినాన్ని గుర్తుంచుకున్నందుకు రెక్కలు కట్టుకుని పైకెగరాలనిపించింది. చిన్నప్పుడు గెంతినట్టుగా గెంతుతూ గిరగిరా తిరగాలనిపించింది. బాల్యావస్థలో తల్లిదండ్రులు చేసిన గారాబం చూపించిన ప్రేమానురాగాలు కళ్ల ముందు మెదిలాయి.

''హ్యాపీ బర్త్‌డే టు యూ'' అంటూ గట్టిగా ఇంట్లో అందరూ గొంతులు చించుకుని మరీ పాడుతూంటే సీతమ్మగారు ఉలిక్కిపడి స్వప్నలోకాల్లోంచి కిందకు దిగి వచ్చారు.

టిఫిన్ కోసం చేసిన దిబ్బరొట్టెను ట్రేలో పెట్టి చుట్టూ కనకాంబరాలు అలంకరించి నిలబడ్డారు మనుమలు. ''ప్రస్తుతానికి ఇదే నీ బర్త్‌డే కేకు. కట్ చెయ్యవూ'' అంటూ పెద్ద కొడుకు ఆమె చేయి పట్టుకున్నాడు. చిన్నకొడుకు కొవ్వొత్తి వెలిగించి చాకు చేతిలో పెట్టాడు. వాళ్ల ఉత్సాహం ఆవిడకెంతో బలాన్నిచ్చింది. వీళ్లందరూ నా కుటుంబం, వీరి సంతోషమే నాకు ఆనందం, విజయదాయకం అనుకున్నది చిరునవ్వు చిందిస్తూ.

సునీత సగం కుట్టిన చీరను అత్తగారి చేతిలో పెట్టి కాళ్లకు మొక్కింది. స్నేహితురాలు కూతురికి కొన్న వెండి కుంకుమ భరిణ అత్తగారికి బొట్టు పెట్టిచ్చింది రెండవ కోడలు నాగవల్లి. సీతమ్మగారికి తన చిన్నతనంలో జరుపుకున్న జన్మదినాలు గుర్తుకొచ్చాయి.

వాకిట్లో ఉన్న ఎర్రగన్నేరు చెట్టు పువ్వు తెంపి శివరామయ్యగారు సీతమ్మగారి తలలో తురుముతూంటే సిగ్గుగా తలవంచుకుని నిలబడింది.

ఇన్నాళ్లకి తన కోరిక తీరుతూంటే ఆప్యాయంగా పిల్లల్ని దగ్గరకు తీసుకున్నది.

ఆమె వదనంలో కోటి సూర్యులు ఉదయించారు. మనస్సు పురివిప్పిన నెమలిలా నాట్యం చేసింది.

☆